మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం

TGBIL/25/A0512

ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

శనివారం
05 సెప్టెంబర్ 2026
పేజీలు : 6

@mvaartanews
www.mivaartanews.com


# భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయం దర్శించుకున్న రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.

- ప్రత్యేక పూజల్లో జిల్లా కలెక్టర్ అంకిత్, ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, జారే ఆదినారాయణ తో కలిసి పాల్గొన్న మంత్రి పొంగులేటి.
- ముక్కోటి ఉత్సవాలలోపు ఉత్తర ద్వారా పనులు పూర్తిచేయాలి.
- గోదావరి పుష్కరాల ప్రారంభం నాటికి ఘాట్,అభివృద్ధి నిర్మాణ పనులు సిద్ధం చేయాలి అధికారుల ఆదేశించిన మంత్రి పొంగులేటి.

**భద్రాచలం ఆగస్టు 4 మన మీ వార్త:** భద్రాద్రి జిల్లాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయాన్ని శుక్రవారం తెలంగాణ రెవిన్యూ, గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దర్శించుకున్నారు. జిల్లా కలెక్టర్ అంకిత్, భద్రాచలం, పినపాక,అశ్వారావుపేట ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావ్, పాయం వెంకటేశ్వర్లు, జారే ఆదినారాయణ లతో కలసి శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానానికి చేరుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దేవాలయానికి చేరుకున్నారు. మంత్రి పొంగులేటిని భద్రాచలం ఐటీడీఏ పీ.ఓ రాహుల్, ఆలయ ఈ.ఓ దామోదర్, తహసీల్దార్ రవి కుమార్, ఆలయ అధికారులు, అర్చకులు, ఘనస్వాగతం పలికారు. వేద పండితులు వేదాశీర్వచనం అందించగా, మంత్రి పొంగులేటి సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేసి ఆశీర్వదించారు.



అనంతరం దేవాలయంలో జరుగుతున్న అభివృద్ధి పున నిర్మాణ పనులను మంత్రి పొంగులేటి క్షుణ్ణంగా పరిశీలించారు.చిత్రకూట మండపం పరిసరాలను,గోశాల ప్రాంతాన్నీ,అన్నదాన సత్రం,విస్తా కాంప్లెక్స్, శివాలయానికి వెళ్లే మార్గం, ఉత్తర ద్వార దర్శనం, రామాలయంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు మాడవీధులను, పరిసర ప్రాంత అభివృద్ధి నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అభివృద్ధికి సంబంధించిన వివరాలను సంబంధిత అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. కాంట్రాక్టర్స్ ను, ఆర్కిటెక్చర్లను సకాలంలో అభివృద్ధి పనులు పూర్తయ్యేలా ఆదేశించారు. ఈ ఏడాది డిసెంబర్ నెలలో జరిగే ముక్కోటి ఉత్సవాలలోపు ఉత్తర ద్వారా అభివృద్ధి పనులు పూర్తి చేయాలని, వచ్చే ఏడాది ఏప్రిల్ లో జరగనున్న శ్రీరామనవమి ఉత్సవాలలోపు అన్ని పనులు పూర్తయ్యాలా చర్యలు చేపట్టాలని మంత్రి పొంగులేటి ఆదేశించారు. అదేవిధంగా వచ్చే ఏడాది 2027 జూన్ - జులై నెలలో జరిగే గోదావరి పుష్కరాల ప్రారంభంలోపు



గోదావరి పరివాహక ప్రాంతంలో గల గోదావరి ఘాట్లు నిర్మాణాలు అభివృద్ధి పనులు పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రు. 276 కోట్ల నిధులు ఆలయ పరిసరాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని మంత్రి పొంగులేటి తెలిపారు. ఎటువంటి నాణ్యతా లోపాలు లేకుండా, దశాబ్దాల కాలం పాటు నిర్మాణాలు ప్రతిష్టంగా ఉండేలా చూసుకోవాలని స్పష్టం చేశారు. దక్షిణాయోధ్యగా పేరు గడించిన భద్రాచలం పుణ్యక్షేత్రం ఆలయ అభివృద్ధికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఈ ఏడాది జరిగిన శ్రీరామ నవమి ఉత్సవాలలో పాల్గొని ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారని మంత్రి పొంగులేటి గుర్తు చేశారు.భద్రాచలం ఆలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి వెంట వివిధ శాఖల అధికారులు,ఆలయ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం ఆలయ పునః నిర్మాణాల్లో వేగం పెంచాలి : రాష్ట్ర మంత్రి పొంగులేటి.

- భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో మంత్రి పొంగులేటి సమావేశం.
- గత ప్రభుత్వ వైఫల్యంతోనే పోలవరం ముప్పు విలేఖరుల సమావేశంలో మంత్రి పొంగులేటి.

**భద్రాచలం సెప్టెంబర్ 04 మన మీ వార్త:** భద్రాచలంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయం దర్శించుకున్న అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ అంకిత్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు,పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు,అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో కలిసి సమీక్షా సమావేశం క్షేత్రస్థాయిలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. భద్రాచలం ఆలయ నిర్మాణ పనులు ప్రతీ రోజు పకడ్బందీగా చేయాలని, మూడు షిఫ్ట్ లుగా సిబ్బందిని ఏర్పాటు చేసుకొని 24గంటలు పని జరిగేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం 25శాతం పనులే జరిగాయని అసంతృప్తి వ్యక్తం చేశారు.పనుల్లో అలసత్వం వహిస్తే ఊరుకొనే ప్రసక్తే లేదని హెచ్చరించారు.దేవాదాయశాఖ పై తమకు ఎంతో నమ్మకం ఉందని, నాణ్యత ప్రమాణాలు తగ్గకుండా ఆలయ నిర్మాణాలు జరిపించాలని సూచించారు.
అదేవిధంగా ఆలయానికి తీసుకొనే రాళ్ళ నాణ్యత ఖచ్చితంగా ఉండాలని,మేలిమి కలిగిన వాటిని నిర్మాణాలకు ఉపయోగించాలని సంబంధిత నిర్మాణ సిబ్బందికి తెలిపారు.ఎటువంటి అవసరాలు ఉన్న దగ్గర



ఉండీ చూసుకోవాలని భద్రాచలం ఐటీడీఏ పీ.ఓ రాహుల్ ను మంత్రి ఆదేశించారు.ఆలయ నిర్మాణాలకు ఏ నిర్ణయాలైన తక్షణమే తీసుకోవాలని,వాటి జాబితా ప్రణాళిక ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల అందించాలన్నారు. ఏ అవసరం ఉన్న తన దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వంకు ప్రతిపాదనలు పంపి,అనుమతి తీసుకొని వాటిని తక్షణమే మంజూరు చేయిస్తానని అధికారులకు మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు.
ఈ సమావేశంలో ఆలయ ఈ.ఓ దామోదర్, క్షేత్ర కన్సల్టెంట్ ప్రతినిధులు సత్య కృష్ణ, సూర్యనారాయణ మూర్తి, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.
గత ప్రభుత్వ వైఫల్యంతోనే పోలవరం ముప్పు: విలేఖరుల సమావేశంలో మంత్రి పొంగులేటి.
గతంలో పదేళ్ళు పరిపాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యంతోనే.. మనకు పోలవరం ముప్పు పొంచి ఉందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం భద్రాచలంలో సబ్ కలెక్టర్ కార్యాలయంలో దేవస్థాన అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించి, అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడారు. రాష్ట్ర విభజన తర్వాత అప్పటి ముఖ్యమంత్రి నిర్లక్ష్య వైఖరితో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏడు మండలాలను, భద్రాచలం చుట్టుపక్కల ఐదు గ్రామపంచాయతీలను ఆంధ్రాలో విలీనం చేయడం బాధాకరమని అన్నారు. ఎల్ నినో ప్రభావంతో ప్రస్తుతం వరదలు లేకున్నా... భవిష్యత్ లో భద్రాచలం నుంచి ములుగు వరకు సాధారణం కంటే 20-25 అడుగుల వరకు అధికంగా బ్యాక్ వాటర్ ఉధృతి పెరిగే అవకాశం ఉందని తెలిపారు. గతంలో సి డబ్ల్యూ సి, ఇతర కేంద్ర ప్రభుత్వ సంస్థలకు గోదావరి పరీవాహక ప్రాంత ఎమ్మెల్యేలు విన్నవించినా.. వారు పట్టించుకోవడం లేదని తెలిపారు. పోలవరానికి తాము వ్యతిరేకం కాదని .. తెలంగాణలో ముంపు ప్రాంతాలను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. పార్లమెంట్ సమావేశాల నాటికి తెలంగాణ ఎంపీలు, గోదావరి పరీవాహక ప్రాంత ఎమ్మెల్యేలతో కలిసి ముఖ్యమంత్రి నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలిసి.. పోలవరం ప్రభావంతో జరిగే వరద ముప్పు తీవ్రతను వివరించి.. పునః పరిశీలించాలని కోరతామని ప్రకటించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అంకిత్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఐటీడీఏ పీవో రాహుల్ పాల్గొన్నారు.

# మహిళలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి.

- బి ఆర్ ఎస్ మాజీ ఎంపీపీ రేసు.లక్ష్మీ.
- దుమ్ముగూడెం సెప్టెంబర్ 4 మీ వార్త ప్రతినిధి:

దుమ్ముగూడెం ఎన్నికల్లో మహిళకు ఇచ్చిన వాగ్దానాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని లేకుంటే మహిళల ఉసురు తగిలి కాంగ్రెస్ ప్రభుత్వం కనుమరుగు కాక తప్పదని మాజీ ఎంపీపీ, బి.ఆర్.ఎస్ పార్టీ మహిళా నాయకురాలు రేసు.లక్ష్మీ హెచ్చరించారు. శుక్రవారం బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మండలంలో మహిళకు ఇచ్చిన వాగ్దానాల బాకీ కార్డులను మహిళలకు పంపిణీ చేస్తూ ఎంపిపి రేసు.లక్ష్మీ మాట్లాడుతూ "ఎన్నికల్లో గెలుపు కోసం 6 గ్యారెంటీలు, 420 అబద్ధపు హామీలు, వాగ్దానాలను ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని 1000 రోజులు దాటినా అమలు చేయలేదని, మహిళకు నెలకు 2500, విద్యార్థినులకు స్కూటర్లు,పెళ్లి కుమార్తెకు తులం బంగారం, వంటగ్యాస్ 500 లకే లాంటి వాగ్దానాలు, హామీలను, తక్షణమే ప్రతీ ఒక్కరికి అందించాలని డిమాండ్ చేశారు. పేద ప్రజలకు అడక్కుండానే అనేక సంక్షేమ పథకాలను గత ముఖ్యమంత్రి కెసిఆర్ అమలు చేస్తే వాటిని ఎగగొట్టేందుకు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందని విమర్శించారు. పేదల, మహిళ



ల కు ఇచ్చిన హామీలు ఇవ్వకుంటే, వారి ఆగ్రహంతో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ దుమ్ముకొట్టుకు పోతుందని, హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్. మండల కన్వీనర్ కణితి. రాముడు, కో కన్వీనర్ జానీ పాషా, నాయకులు తంతరపల్లి. వెంకటేశ్వరరావు, వాగే.కృష్ణ, సొంపాక. మంగయ్య, కుంజ.గౌరమ్మ, సోడి. రాణి, జట్ల.రమణ, సొంపాక.తిరుపతమ్మ, సొంపాక.లక్ష్మీ, మీడియం. కనకమ్మ, కణితి.రమాదేవి మడకం. లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## 15 వ డివిజన్ కార్పొరేటర్ ఆకునూరి సుప్రియ ఆధ్వర్యంలో.

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చే సన్మానం పొందిన రియాజ్ పాషా.



**కొత్తగూడెం సెప్టెంబర్ 04 మీ వార్త ఆర్ సి:** ఇటీవల తెలంగాణ రాష్ట్రం నుండి ఎంపికై , ప్రఖ్యాత జాతీయ క్రీడ ప్రాధికార సంస్థ స్పోర్ట్స్ అథారిటీ అఫ్ ఇండియా నేతాజీ సుభాష్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్, పాటియాలా, పంజాబ్ నందు 45 రోజుల అథ్లెటిక్ సర్టిఫికెట్ కోర్సు విజయవంతంగా పూర్తి చేసి వచ్చిన షేక్ రియాజ్ పాషా ను సత్కరించిన రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భవిష్యత్తులో ఇంకా ఎదగాలని ఆశీర్వదించారు. అథ్లెటిక్ కోచ్ దుంపల మల్లిఖార్జున్, సెక్రటరీ కే. మహీందర్, డైసో డి వై ఎస్ వో పరంధామా రెడ్డి సహకారం ఉందని రియాజ్ పాషా మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ శ్రీ. అంకిత్ ,వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, అశ్వారావుపేట ఎమ్మెల్యే ఆదినారాయణ, భద్రాచలం ఎమ్మెల్యే వెంకటరావు, ఎల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, గోపాలరావు, టీపీసీసీ నాగసీతరములు, ఆకునూరి కనకరాజు పాల్గొనారు.ఖ

## గిన్నిస్ బుక్‌లో స్థానం సాధించిన లేక్శ్యశ్రీకి ఘన సన్మానం.

- వనవాసీ కళ్యాణ పరిషత్ నిలయ కమిటీ ఆధ్వర్యంలో అభినందనలు.



**చర్ల సెప్టెంబర్4:మీ వార్త ప్రతినిధి:** గిన్నిస్ బుక్‌లో స్థానం సంపాదించి ప్రతిభను చాటుకున్న వస్త్ర వ్యాపారి నంబూరి శ్రీనివాసరావు--అశ్వని దంపతుల కుమార్తె లేక్శ్యశ్రీని వనవాసీ కళ్యాణ పరిషత్ నిలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లేక్శ్యశ్రీ సాధించిన ఘనతను కమిటీ సభ్యులు, పెద్దలు అభినందిస్తూ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. చిన్న వయసులోనే విశేష ప్రతిభను కనబరిచి గిన్నిస్ బుక్‌లో స్థానం సంపాదించడం అభినందనీయమని పేర్కొన్నారు. లేక్శ్యశ్రీ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, మహిళలు, చిన్నారులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొని లేక్శ్యశ్రీని అభినందించారు.

## విద్యతోనే ఉజ్వల భవిష్యత్.

- క్రమశిక్షణతో చదివి ఉన్నత స్దితికి చేరుకోవాలి.
- గాదంశెట్టి ప్రసన్న లక్ష్మి.



**చర్ల, సెప్టెంబర్ 4 మీ వార్త ప్రతినిధి:** విద్యతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ప్రతి ఒక్కరూ క్రమ శిక్షణతో చదివి ఉన్నత స్దితికి చేరుకోవాలని గాదంశెట్టి ప్రసన్న లక్ష్మి అన్నారు. వస్త్ర వ్యాపారి గాదంశెట్టి నరసింహారావు - ప్రసన్న లక్ష్మి దంపతుల కుమారుడు నరసింహ దేవ జన్మదినం సందర్భంగా చర్లలోని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం, శబరి బాలికా నిలయ విద్యార్దులకు 50 కేజీల బియ్యం, భోజనం, బిస్కట్స్, పెన్నులు, పండ్లను అందచేసారు. ఈ సందర్భంగా నిలయ కమిటీ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రసన్నలక్ష్మి విద్యార్దులను ఉద్దేసించి ప్రసంగించారు. సంస్ద ద్వారా ఆదివాసీ చిన్నారులకు విద్యనందించడం సంతోషకరమని పేర్కొన్నారు. విద్యార్థులు ఇటువంటి అవకాశాలను జారవిడవకుండా సద్వినియోగపరుచుకొని ఉన్నత స్దితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. నిలయ కమిటీ కార్యదర్శి మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యార్ది నిలయంకు ప్రభుత్వం నుండి నిదులు మంజూరు కావని కేవలం దాతల సహకారంతోనే నడుస్తుందని వివరించారు. దాతల నుండి నేరుగా నగదు సేకరించకుండా వారి ద్వారానే వస్తు రూపేనా సేకరిస్తుందని తెలిపారు. ప్రసన్నలక్ష్మి దంపతులు వివిద సందర్బాలలో విద్యార్థుల చదువులకు సహకరించడం సంతోషకరమని పేర్కొన్నారు. పేద ఆదివాసీ విద్యార్దులపై ఈ దంపతులు చూపుతున్న ప్రేమాభిమానాలు అందరికి ఆదర్శనీయమని అన్నారు. దాతల నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యార్థులు మంచిగా విద్యనభ్యసించి ఉన్నత స్దితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కొమరం భీం నిలయ కమిటీ ఉపాధ్యక్షులు గోగికార్ రాంలక్ష్మణ్, సహ కోశాదికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, గాదంశెట్టి సుధారాణి, నంబూరి అశ్వని, లక్ష్మి నర్సింహ దివిత, లేక్శ్యశ్రీ, నిలయ ప్రముఖ్ లు వరలక్ష్మి, సంతోష్, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## తేగడలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు.

- యాదవ సంఘం ఆధ్వర్యంలో ఉత్సవాలు.. ఉత్సాహంగా పాల్గొన్న గ్రామస్తులు.



**చర్ల, సెప్టెంబర్ 04 మీ వార్త ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం తేగడ గ్రామంలోని శ్రీ విఘ్నేశ్వర ముత్యాలమ్మ ఆలయం వద్ద యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ పెద్దలు, యాదవ సంఘం కమిటీ సభ్యులు, భక్తులు, దాతల సహకారంతో వేడుకలను వైభవంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణుని జన్మదినాన్ని పురస్కరించుకుని వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఉట్టి కొట్టే కార్యక్రమంలో యువత, పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచినవారు కాంద్రపు ప్రణవ్ ప్రథమ బహుమతి సిరిగిడి రామ్ ద్వితీయ బహుమతి లంకపల్లి సాయి తృతీయ బహుమతి కైవసం చేసుకున్నారు వారికి యాదవ సంఘం కమిటీ ఆధ్వర్యంలో ప్రథమ, ద్వితీయ తృతీయ బహుమతులను...

## బ్రాహ్మణ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు నియమితులైన ఇంగువ రామకృష్ణ కి మర్యాద పూర్వకంగా కలిసి హర్షం వ్యక్తం చేసిన: బిజెపి నేతలు.



**నేలకొండపల్లి సెప్టెంబర్ 04 మీ వార్త ఆర్ సి:** నేలకొండపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో నేలకొండపల్లి గ్రామానికి చెందిన ఇంగువ రామకృష్ణ కి అఖిలభారత బ్రాహ్మణ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులుగా నేలకొండపల్లి గ్రామానికి చెందిన ఇంగవ రామకృష్ణ ని ఎంపిక చేయడం పట్ల భారతీయ జనతా పార్టీ నేలకొండపల్లి మండలం కమిటీ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూవ మోర్చా ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు అనంత ఉపేందర్ గౌడ్, దళిత మోర్చా ఖమ్మం జిల్లా కార్యదర్శి కొమరబత్తిని వెంకన్న, హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమానికి బిజెపి నేలకొండపల్లి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు గోవిందరావు బాజా రామకృష్ణ, ఉపాధ్యక్షులు పురాణం దివాకర్, కొండ హర్షవర్ధన్, కిసాన్ మోర్చా మండల నాయకులు సూరేపల్లి జ్ఞానరత్న, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు పిట్టల సూరిబాబు, బిజెపి సోషల్ మీడియా మండల ఇంచార్జి కందరబోయిన గోపి తదితరులు పాల్గొన్నారు.

## దళిత రత్న అవార్డు గ్రహీత వీరన్నకు బిఎస్ఎఫ్ఐ సన్మానం.



**కారేపల్లి సెప్టెంబర్ 04 మీ వార్త ప్రతినిధి:** బహుజన స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దళిత రత్న అవార్డు గ్రహీత మెట్టు వీరన్న ను ఘన సన్మానం నిర్వహించారు. మండల కేంద్రమైన కారేపల్లి లో శుక్రవారం బిఎస్ఎఫ్ఐ నాయకులు ఆయనను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బిఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా అధ్యక్షులు దాసరి రాజశేఖర్ మాట్లాడుతూ, సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్న వ్యక్తులను గుర్తించి గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, విద్య మరియు హక్కుల కోసం కృషి చేస్తున్న మెట్టు వీరన్న గారికి దళిత రత్న అవార్డు రావడం గర్వకారణమని పేర్కొన్నారు. యువత, విద్యార్థులు మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వంటి మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని దాసరి రాజశేఖర్ పిలుపునిచ్చారు. సామాజిక సేవా రంగంలో ముందుండే వారిని ప్రోత్సహించడం ద్వారా మరింత మంది యువత సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎఫ్ఐ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ గద్దెల నాగరాజు బిఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా సెక్రెటరీ చిలుముల అజయ్, నాయకులు వివేక్, సందీప్, నాగుల్, మీరా తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై పెనుబల్లిలో బీఆర్ఎస్ సమరశంఖం.



- మహిళలతో భారీ ర్యాలీ.వంటా వార్పుతో నిరసన.

**సత్తుపల్లి సెప్టెంబర్ 04 మీ వార్త ఆర్ సి:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయినా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తీవ్రంగా మోసం చేస్తోందని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సండ్ర, వెంకటవీరయ్య తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ బీఆర్ఎస్ చేపట్టిన 1000 రోజుల కాంగ్రెస్ పాలన వైఫల్యాలపై పోరుబాట కార్యక్రమంలో భాగంగా పెనుబల్లి మండల కేంద్రంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. సండ్ర వెంకట వీరయ్య నాయకత్వంలో పెనుబల్లి గెస్ట్‌హౌస్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు వేలాది మంది మహిళలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. దీంతో పెనుబల్లి వీధులన్నీ గులాబీమయంగా మారాయి.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీలు, 13 డిక్లరేషన్లు, 420 హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మహిళలు ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట రహదారిపై వంటా వార్పు నిర్వహించి ప్రభుత్వానికి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ.. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని, ప్రతి మహిళకు నెలకు రూ.2,500 ఇస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజులు గడిచినా ఆ హామీలను అమలు చేయలేదుఅని మండిపడ్డారు. విద్యార్థినులకు స్కూటీలు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద తులం బంగారం, అర్హులందరికీ ఇళ్లు, పెన్షన్ల పెంపు వంటి హామీలను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రజల్లోకి వచ్చి పోరాటం ప్రారంభిస్తేనే కాంగ్రెస్ ప్రభుత్వానికి మహిళలు, ప్రజల సంక్షేమం గుర్తుకు వస్తోంది అని సండ్ర ఎద్దేవా చేశారు. పెనుబల్లిలో బీఆర్ఎస్ వంటా వార్పు కార్యక్రమానికి పిలుపునిచ్చిన వెంటనే కాంగ్రెస్ నాయకులు హడావుడిగా చీరల, పంపిణీకి తెరలేపడం ఇందుకు నిదర్శనమన్నారు. పాలనపై దృష్టి పెట్టకుండా ప్రతిపక్షాలపై విమర్శలు చేయడం సరికాదని సండ్ర అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందని, ప్రతిపక్షాలపై నిందలు వేయడం ద్వారా ప్రజల సమస్యలు పరిష్కారం కావని హితవు పలికారు. 6 గ్యారెంటీలు, 13 డిక్లరేషన్లు, 420 హామీలను పూర్తిస్థాయిలో అమలు చేసే వరకు బీఆర్ఎస్ పోరాటం ఆగదని సండ్ర వెంకట వీరయ్య స్పష్టం చేశారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతామని తెలిపారు. పెనుబల్లి వేదికగా మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ గళాన్ని బలంగా వినిపించడం పట్ల సండ్ర వెంకట వీరయ్య హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మహిళలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



# ఆదివాసీ హక్కుల పరిరక్షణకు సెప్టెంబర్ 7న భారీ మార్చ్.

- ఆదివాసీ వనరులను కాపాడాలి.. లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి: తుడుందెబ్బ.

**చర్ల సెప్టెంబర్ 04 మీ వార్త ప్రతినిధి:** ఆదివాసీ హక్కులు, వనరుల పరిరక్షణ కోసం సెప్టెంబర్ 7న ఏటూరునాగారంలో నిర్వహించనున్న "ఛలో సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ" ఆదివాసీ మార్చ్‌కు ఆదివాసీ యువత అధిక సంఖ్యలో తరలిరావాలని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మైపతి అరుణ్‌కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రిక, కరపత్రాలను శుక్రవారం చర్లలో రాష్ట్ర అధ్యక్షుడు మైపతి అరుణ్‌కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వాసం ముసలయ్య విడుదల చేశారు.
ఈ సందర్భంగా మైపతి అరుణ్‌కుమార్ మాట్లాడుతూ.. ఆదివాసీ ప్రాంతాల సహజ వనరులైన ఇసుక, బొగ్గు, విద్యుత్, అటవీ సంపద, గోదావరి జలాలను ప్రభుత్వాలు ఆదివాసీల అభివృద్ధికి వినియోగించకుండా దోపిడీకి గురిచేస్తున్నాయని ఆరోపించారు. ఐదో షెడ్యూల్ ప్రాంతాల్లో ఆదివాసీల హక్కులను పరిరక్షించాల్సిన ప్రభుత్వాలు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. గోదావరి జలాలను సీతారామ ప్రాజెక్టు, సీతమ్మసాగర్, పోలవరం వంటి ప్రాజెక్టుల పేరుతో మైదాన ప్రాంతాలకు తరలిస్తున్నారని, ఆదివాసీ ప్రాంతాలకు మాత్రం సాగునీరు అందడం లేదని అన్నారు. ఆదివాసీ ప్రాంతాల నుంచి తరలిస్తున్న ఇసుకతో ప్రభుత్వానికి ఆదాయం వస్తున్నప్పటికీ, ఆ సంపదపై ఆదివాసీలకు హక్కు కల్పించడం లేదని విమర్శించారు.



గోదావరి నీళ్లు మావి.. బొగ్గు మాది.. బొగ్గుతో తయారయ్యే విద్యుత్ మాది.. అటవీ సంపద మాది.. గోదావరి సారవంతమైన భూములు మావి" అని ఆయన స్పష్టం చేశారు. భద్రాచలం కాగిత పరిశ్రమలో ఆదివాసీలకు దక్కాల్సిన ఉద్యోగాలు, వాటా నిధులు ఎక్కడున్నాయని ప్రశ్నించారు. కొత్తగూడెం విద్యుత్ కేంద్రాలు, సింగరేణి సంస్థలో ఆదివాసీలకు దక్కాల్సిన ఉద్యోగాలు, ఆదాయ వాటా గురించి ప్రభుత్వాలు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఒకటో డెబ్బై భూమి చట్టంపై గిరిజనేతరులు సుప్రీంకోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో ఆదివాసీల తరఫున రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతమైన ప్రతివాదాన్ని దాఖలు చేయకపోవడం దురదృష్టకరమన్నారు. ఆదివాసీ ప్రాంతాల సహజ వనరులను దోచుకుంటున్న వారిని తరిమికొట్టేందుకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆదివాసీల అభివృద్ధిపై ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేకపోతే, గోదావరి పరివాహక ప్రాంతంలోని ఐదో షెడ్యూల్ ఆదివాసీ ప్రాంతాలను కలిపి ప్రత్యేక ఆదివాసీ రాష్ట్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇందుకోసం భవిష్యత్తులో మరింత పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని తెలిపారు.
చర్ల మండల నూతన కమిటీ ఎన్నిక ఈ సందర్భంగా చర్ల మండల తుడుందెబ్బ నూతన కమిటీతో పాటు అనుబంధ ఆదివాసీ విద్యార్థి సంఘం కమిటీని ఎన్నుకున్నారు. విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఇర్పా ప్రకాష్‌దొర, తుడుందెబ్బ మండల అధ్యక్షుడిగా పూనెం రవికిరణ్, మండల కార్యనిర్వాహక అధ్యక్షుడిగా కలం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కోరం భిక్షపతి, ఉపాధ్యక్షులుగా తూర్రం ఆదినారాయణ, సోడి రవీంద్రలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో తుడుందెబ్బ నాయకులు, ఆదివాసీ యువత, విద్యార్థులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతి విద్యానికేతన్‌లో వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు.

- చిన్ని కృష్ణుల సందడితో శ్రీ సరస్వతి విద్యానికేతన్‌లో కృష్ణాష్టమి శోభ.

**చర్ల సెప్టెంబర్ 04 మీ వార్త ప్రతినిధి:** శ్రీ సరస్వతి విద్యానికేతన్ పాఠశాలలో కృష్ణాష్టమి పర్వదిన వేడుకలు అత్యంత వైభవంగా, కన్నులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో పాఠశాలకు విచ్చేసి అందరినీ ఆకట్టుకున్నారు. చిన్నారుల కోలాట నృత్యాలు, వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సాంప్రదాయ బద్ధంగా నిర్వహించిన ఉట్టి కొట్టే కార్యక్రమంలో చిన్ని కృష్ణుల వేషధారణలో ఉన్న చిన్నారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉట్టి కొట్టే సమయంలో పిల్లల ఆనందోత్సాహాలు, కేరింతలతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది. అనంతరం వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.
ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ లిఖిత మాట్లాడుతూ, శ్రీకృష్ణుడు కేవలం పూజించే దేవుడు మాత్రమే కాదని, భగవద్గీత ద్వారా మానవాళికి జ్ఞానాన్ని అందించిన జగద్గురువని అన్నారు. విద్యార్థులు శ్రీకృష్ణుడి జీవితం నుంచి అనేక విలువలను నేర్చుకోవాలని సూచించారు. నిష్కామ కర్మ, నిజమైన స్నేహం, కృతజ్ఞతా భావం, కష్టసుఖాలను సమానంగా స్వీకరించే సమతుల్యత, ప్రకృతి, జీవరాసుల పట్ల ప్రేమ వంటి గొప్ప విలువలను కృష్ణుడు తన జీవితంతో బోధించారని తెలిపారు. అలాగే



గురుభక్తి, క్రమశిక్షణ విద్యార్థి జీవితంలో ఎంతో ముఖ్యమని అన్నారు. సాక్షాత్తూ భగవంతుడైన శ్రీకృష్ణుడు సాందీపని మహర్షి ఆశ్రమంలో సామాన్య విద్యార్థిలా విద్యాభ్యాసం చేసి, గురువులను గౌరవించి క్రమశిక్షణతో మెలిగిన తీరును ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కృష్ణాష్టమి వేడుకలను విజయవంతంగా ముందుకు నడిపించిన శ్రావణికి డైరెక్టర్ లిఖిత ప్రత్యేక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన ఉపాధ్యాయులు పూజ, శ్రీదేవి, రాజేశ్వరి, శైలజ, అరుణ, ప్రమీల, రమేష్, స్వాతిలను అభినందించారు. అలాగే తమ చిన్నారులను ఎంతో ముద్దుగా శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో అలంకరించి పాఠశాలకు పంపించి, కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన తల్లిదండ్రులందరికీ డైరెక్టర్ లిఖిత ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రావణి మాట్లాడుతూ, శ్రీకృష్ణుడు చిన్ని గోపాలుడి రూపంలో ఉంటాడు కాబట్టి పిల్లలందరికీ కృష్ణుడు అంటే ఎంతో ఇష్టమని అన్నారు. ఉట్టి కొట్టే సమయంలో చిన్నారుల ముఖాల్లో కనిపించిన ఆనందం, ఉత్సాహం తమకు ఎంతో తృప్తినిచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొని కృష్ణాష్టమి వేడుకలను విజయవంతం చేశారు. ఉట్టి కొట్టిన చిన్ని కృష్ణులు.. అలరించిన కోలాటాలు కృష్ణుడు కేవలం దేవుడు కాదు.. జీవితాన్ని నేర్పిన జగద్గురువు డైరెక్టర్ లిఖిత.

# కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై బీఆర్ఎస్ నిరసన.

- మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి: మానెం రామకృష్ణ.

**చర్ల సెప్టెంబర్ 04 మీ వార్త ప్రతినిధి:** కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చర్లలో శుక్రవారం వంట వార్పు, మహిళా నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు, డివిజన్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానెం రామకృష్ణ ఆదేశాల మేరకు చర్ల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద మండల కన్వీనర్ దొడ్డి తాతారావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భద్రాచలం బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు మానెం రామకృష్ణ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలను 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిందని, అయితే 1000 రోజుల పాలన పూర్తయినా హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు.




మహిళలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యంగా కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్, విద్యార్థినులకు స్కూటీలు, ప్రతి ఇంటి మహిళకు నెలకు రూ.2,500 అందిస్తామని ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు.

ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చర్ల బీఆర్ఎస్ పార్టీ కో-కన్వీనర్ అయినవోలు పవన్‌కుమార్, సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్, పంజా రాజు, కాకి అనిల్, కొంబత్తిన రాము, గోరింట్ల వెంకటేశ్వరరావు, అంబోజి సతీష్, తడికల బుల్లెబ్బాయి, కుప్పాల నిరంజన్, కుప్పాల సౌజన్య, పాసిగంటి సంతోష్, దుబ్బ సమ్మయ్య, తడికల చంద్రశేఖర్, కట్టం కన్నారావు, గాదంశెట్టి కిషోర్, కుక్కడప్పు సాయి, పాసిగంటి సంధ్య, మచ్చ రాణి తదితరులు పాల్గొన్నారు. అలాగే పెద్దమిడిసిలేరు సర్పంచ్ బెండబోయిన సుహాసిని, ఉప్పరిగూడెం సర్పంచ్ సోయం నాగలక్ష్మి, కుదునూరు సర్పంచ్ కుంజా కమలతో పాటు బీఆర్ఎస్ మహిళా నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి సదస్సు.ఘనంగా 1000 రోజుల ప్రజా పాలన సంబరాలు.

- ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి సీతక్క.మహిళలకు చీరల పంపిణీ.

**సత్తుపల్లి, సెప్టెంబర్ 04 మీ వార్త అర్ సి:** సత్తుపల్లి నియోజకవర్గంలో ఇందిరా మహిళా శక్తి సదస్సు, ప్రజా పాలన 1000 రోజుల సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర శిశు సంక్షేమ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్టా రాగమయి మాట్లాడుతూ, ప్రజా పాలన ఏర్పడి 1000 రోజులు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం సాధించిన విజయాలను గుర్తు చేసుకుని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్గ సభ్యులకు ధన్యవాదాలు తెలిపేందుకు ఈ వేదిక ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.సత్తుపల్లి నియోజకవర్గంలో సుమారు 61 వేల మంది డ్వాక్రా మహిళలు ఉన్నారని, వారికి నాణ్యమైన చీరలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మహిళలను సోదరీమణులుగా భావిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్న ఈ కానుకకు మహిళల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. మొదటి విడత చీరల పంపిణీ అనంతరం త్వరలోనే రెండో విడత పంపిణీ కూడా చేపట్టనున్నట్లు వెల్లడించారు. గతంలో అనేక స్వయం సహాయక సంఘాలు ఇబ్బందులు ఎదుర్కొన్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళా సంఘాలను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టిందన్నారు. కిశోర బాలికలు, వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక సంఘాలను ఏర్పాటు చేసి వారికి ప్రోత్సాహం అందిస్తున్నామని తెలిపారు. ఈ క్రమంలో సుమారు 470 కొత్త సంఘాలు ఏర్పాటయ్యాయని పేర్కొన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు రుణ సదుపాయాలు కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రమాద బీమా, రుణ బీమా వంటి సౌకర్యాలు కల్పించడం ద్వారా ఇప్పటికే పలువురు బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించినట్లు పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారని అన్నారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ఆర్టీసీ బస్సులు, వివిధ ఉపాధి అవకాశాలు, రైస్ మిల్లుల ఏర్పాటు వంటి అవకాశాలను కల్పించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోందని తెలిపారు.మహిళా సంఘాలు సమావేశాలు నిర్వహించేందుకు సొంత భవనాలు ఉండాలనే ఉద్దేశంతో వీవో భవనాల నిర్మాణం చేపట్టామని, నియోజకవర్గంలో 116 భవనాలకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పూర్తయిన భవనాలను త్వరలో మహిళా సంఘాలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడమే కాకుండా, ఉదయం అల్పాహార కార్యక్రమాన్ని కూడా అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. చిన్నారుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వేడివేడి అల్పాహారం, పాలు, రాగిజావ వంటి పౌష్టికాహారాన్ని అందిస్తున్నామని చెప్పారు.



మహిళల ఆర్థిక స్వావలంబనే ప్రభుత్వ లక్ష్యం మంత్రి సీతక్క.

మంత్రి సీతక్క మాట్లాడుతూ, సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్‌ను అభినందించారు. ముఖ్యమంత్రి, మంత్రులు, ఉన్నతాధికారులను కలిసి నియోజకవర్గానికి అధిక నిధులు తీసుకువస్తూ అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్నారని కొనియాడారు. ప్రజా పాలనపై మహిళలకు ఉన్న విశ్వాసానికి నిదర్శనంగానే ఈ సదస్సుకు భారీ సంఖ్యలో మహిళలు హాజరయ్యారని అన్నారు. మహిళలు ఆర్థికంగా స్వతంత్రంగా ఉండాలని, వారి చేతుల్లో ఆదాయం ఉండాలని, ఎవరిపైనా ఆధారపడకుండా జీవించాలని కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం, ఆరోగ్యశ్రీ పరిమితిని పెంచడం, పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడం వంటి పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు.

మహిళా సంఘాల సభ్యులకు ప్రమాద బీమా, ఇతర సంక్షేమ.

పథకాలను అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. ప్రమాదాల్లో మహిళలు మృతి చెందిన సందర్భాల్లో కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే విధంగా బీమా పథకాలను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళల అభ్యున్నతి కోసం వీవో భవనాల నిర్మాణాన్ని వేగవంతం చేస్తున్నామని, మిగిలిన భవనాలను కూడా త్వరలో అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. మహిళా సంఘాల సభ్యులు ఉపాధి రంగాల్లో మరింతగా ఎదిగేలా ప్రభుత్వం ప్రోత్సాహక కార్యక్రమాలు చేపడుతోందన్నారు.

మహిళల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్...

# ఉపాధ్యాయుడు తరగతి గదిలోనే కాదు... సమాజ నిర్మాణంలోనూ శిల్పి.

**కొత్తగూడెం సెప్టెంబర్ 04 మీ వా ర్త ఆర్ సి:** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఒక మంచి ఉపాధ్యాయుడు ఒక విద్యార్థి జీవితాన్ని మార్చగలడు. ఒక మంచి విద్యా వ్యవస్థ ఒక తరాన్ని మార్చగలదు. సెప్టెంబర్ 5 భారతదేశంలో ఉపాధ్యాయ దినోత్సవం. ఇది కేవలం ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు చెప్పే రోజు కాదు. విద్య అంటే ఏమిటి? ఉపాధ్యాయుడి బాధ్యత ఏమిటి? విద్యార్థితో గురువుకు ఉన్న సంబంధం ఎలా ఉండాలి? సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుడి పాత్ర ఎంత కీలకం? అనే ప్రశ్నలను మనం మనస్ఫూర్తిగా ఆలోచించాల్సిన రోజు. ఈ రోజు భారతదేశం గర్వంగా స్మరించుకునే మహా తత్వవేత్త, విద్యావేత్త, ఉపాధ్యాయుడు, భారత తొలి ఉపరాష్ట్రపతి మరియు రెండో రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం. 1888 సెప్టెంబర్ 5న జన్మించిన రాధాకృష్ణన్ జీవితంలో బోధనకు అత్యున్నత స్థానం ఉంది. ఆయన మద్రాస్ ప్రెసిడెన్సీ కాలేజీ, మైసూర్ విశ్వవిద్యాలయం, కలకత్తా విశ్వవిద్యాలయం, ఆక్స్‌ఫర్డ్ వంటి ప్రముఖ విద్యా సంస్థలతో అనుబంధం కలిగి ఉన్నారు. తత్వశాస్త్రాన్ని కేవలం పుస్తకాలలోని విషయంగా కాకుండా, జీవన విధానంగా చూడాలని ఆయన విశ్వసించారు. 1962లో ఆయన భారత రాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించిన సమయంలో, ఆయన జన్మదినాన్ని ప్రత్యేకంగా జరుపుకోవాలనే శిష్యుల కోరికకు బదులుగా, ఆ రోజును ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం తనకు మరింత ఆనందాన్ని ఇస్తుందని ఆయన సూచించినట్లు చారిత్రకంగా ప్రసిద్ధి చెందింది. అందుకే సెప్టెంబర్ 5 భారతీయ విద్యా సంస్కృతిలో ఒక ప్రత్యేకమైన రోజుగా నిలిచింది. భారత విద్యా వ్యవస్థ -- కొన్ని గణాంకాలు భారతదేశ విద్యా వ్యవస్థ ఎంత పెద్దదో గణాంకాలు చెబుతున్నాయి. ఖణ×ాజుం 2024--25 ప్రకారం దేశంలో సుమారు 14.71 లక్షల పాఠశాలలు, 24.69 కోట్ల మంది విద్యార్థులు, 1,01,22,420 మంది ఉపాధ్యాయులు ఉన్నారు. దేశంలో ఉపాధ్యాయుల



సంఖ్య తొలిసారిగా ఒక కోటి మార్కును దాటడం ఒక ముఖ్యమైన మైలురాయి. అదే నివేదిక ప్రకారం 2024--25లో ఉపాధ్యాయుల్లో మహిళల వాటా 54.2 శాతంకు చేరింది. పాఠశాల స్థాయిలో బాలికల నమోదు వాటా 48.3 శాతంగా ఉంది. విద్యార్థి-- ఉపాధ్యాయ నిష్పత్తి కూడా పాఠశాల స్థాయిని బట్టి మెరుగుపడింది. ఫౌండేషనల్ స్థాయిలో 10:1, ప్రిపరేటరీ స్థాయిలో 13:1, మిడిల్ స్థాయిలో 17:1, సెకండరీ స్థాయిలో 21:1గా నమోదైంది. ఇవి సానుకూల పరిణామాలే. అయితే గణాంకాలు మనకు మరో విషయాన్ని కూడా గుర్తు చేస్తున్నాయి. ఉపాధ్యాయుల సంఖ్య పెరగడం మాత్రమే సరిపోదు; ఉపాధ్యాయుడి నాణ్యత, శిక్షణ, బోధనా స్వేచ్ఛ, పని పరిస్థితులు, విద్యార్థితో అనుబంధం కూడా అంతే ముఖ్యమైనవి.

గురువు--విద్యార్థి బంధం: విద్యకు ప్రాణాధారం తరగతి గదిలో ఉపాధ్యాయుడు మాట్లాడటం, విద్యార్థి వినడం మాత్రమే విద్య కాదు. నిజమైన విద్య అక్కడ మొదలవుతుంది---విద్యార్థి ప్రశ్న అడిగినప్పుడు, ఉపాధ్యాయుడు ఓపికగా విన్నప్పుడు. ఒక విద్యార్థి మార్కులతో మాత్రమే తయారుకాడు. అతని ఆత్మవిశ్వాసం, ఆలోచనా శక్తి, ప్రశ్నించే స్వభావం, నైతిక విలువలు, సామాజిక బాధ్యత, వైఫల్యాన్ని ఎదుర్కొనే ధైర్యం---ఇవన్నీ అతని వ్యక్తిత్వ నిర్మాణంలో భాగాలు.

ఇక్కడే ఉపాధ్యాయుడి పాత్ర ప్రత్యేకమవుతుంది. తల్లిదండ్రులు పిల్లలకు జీవితాన్ని ఇస్తే, ఉపాధ్యాయుడు ఆ జీవితానికి దిశను చూపిస్తాడు. తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తు గురించి కలలు కంటారు; ఉపాధ్యాయుడు ఆ కలలకు మార్గం చూపిస్తాడు. ఒక విద్యార్థి తరగతిలో వెనుకబడితే అతన్ని “బలహీన విద్యార్థి”గా ముద్ర వేయడం సులభం. కానీ అతనిలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి, “నీవు కూడా చేయగలవు” అని ధైర్యం చెప్పే ఉపాధ్యాయుడు అతని జీవితాన్నే మార్చగలడు.

డిజిటల్ యుగంలో మారుతున్న ఉపాధ్యాయుడి పాత్ర నేటి విద్యార్థి చేతిలో స్మార్ట్‌ఫోన్ ఉంది. ప్రపంచంలోని ఏ విషయాన్నైనా కొన్ని సెకన్లలో ఇంటర్నెట్‌లో వెతుక్కోవచ్చు. కృత్రిమ మేధస్సు, డిజిటల్ ప్లాట్‌ఫారాలు, ఆన్‌లైన్ తరగతులు విద్యా ప్రపంచాన్ని వేగంగా మారుస్తున్నాయి. అయితే దీని అర్థం ఉపాధ్యాయుడి అవసరం తగ్గిందని కాదు. సమాచారం అందించడంలో యంత్రం వేగంగా ఉండవచ్చు; కానీ ఆ సమాచారాన్ని ఎలా అర్థం చేసుకోవాలో, ఏది నిజమో ఏది అబద్ధమో ఎలా గుర్తించాలో, జ్ఞానాన్ని బాధ్యతగా ఎలా ఉపయోగించాలో నేర్పేది ఉపాధ్యాయుడే. అందుకే భవిష్యత్తు ఉపాధ్యాయుడు కేవలం పాఠ్యపుస్తకం చెప్పేవాడు కాకుండా---సందేహాలను ప్రోత్సహించే మార్గదర్శి, సాంకేతికతను సమర్థంగా ఉపయోగించే విద్యావేత్త, విలువలను పెంపొందించే మెంటర్‌గా మారాలి. ప్రస్తుత పరిస్థితుల్లో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సవాళ్లు నేటి ఉపాధ్యాయుడి పని తరగతి గదిలో పాఠం చెప్పడంతో ముగియడం లేదు. బోధనతో పాటు పరిపాలనా బాధ్యతలు, డిజిటల్ డేటా, వివిధ రకాల రికార్డు...

## దమ్మపేట లో కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై సంబురాలు.




**దమ్మపేట సెప్టెంబర్ 04 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:** తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 1000 రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా దమ్మపేట మండల కేంద్రంలో స్థానిక వై.ఎస్.ఆర్ విగ్రహం వద్ద పార్టీ శ్రేణులు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కక్కిరాల రమేష్ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరికి ఒకరు కేకు తినిపించుకుంటూ జై కాంగ్రెస్, జై జై కాంగ్రెస్ అంటూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం, రూ. 500లకే గ్యాస్ సిలిండర్, అర్హులైన పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతులకు రూ. 2 లక్షల వరకు పంట రుణాల మాఫీ అమలు, రైతులకు పెట్టుబడి సాయం కింద ఆర్థిక సహాయం, నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం, వైద్య ఖర్చుల కోసం రాజీవ్ ఆరోగ్యశ్రీ సేవలు పెంపు, రేషన్ కార్డుల పక్రియ నిరంతర జారీ, గ్రామాల్లో మౌళిక వసతులు, ప్రభుత్వ ఉద్యోగాల అవకాశం కల్పన తదితర కాంగ్రెస్ ప్రభుత్వం అందించే పథకాల వివరాలు వెల్లడించారు. దమ్మపేట మండల కేంద్రంలో శుక్రవారం బి.ఆర్.ఎస్ నాయకులు మంత్రి సతీమణి పై చేసిన బి.ఆర్.ఎస్ కు పంచాయతీ ఎన్నికలలో ఓటు వేయమన్న ఆరోపణ అవాస్తవము అని, రాజకీయాలకు దూరంగా ఉండి, సంబంధం లేని మహిళ పై దుష్ప్రచారం చేయడం సిగ్గు చేటు అని దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కాసాని నాగప్రసాద్ ఖండించారు. జై భట్టి, జై తుమ్మల, జై పొంగులేటి, జై జారే అంటూ నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేస్తూ బాణాసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో పగడాల రాంబాబు, కే.వి. సత్యనారాయణ, చిన్నశెట్టి యుగంధర్, అత్తులూరి వెంకట రామారావు, చిన్నశెట్టి చిట్టిబాబు, గోపి, వనమాల శ్రీనివాసరావు, పగడాల కృష్ణారావు, దేవయ్య, పానుగంటి లక్ష్మణ్ గౌడ్, వేముల శ్రీను, గట్ల సర్వేశ్వరరావు, నాగరాజు, పిట్టల శ్రీనివాసరావు, ఎస్.కే రషీద్, రఫీ, జెట్టి వెంకటేశ్వరరావు, సుధాపల్లి నాగరాజు, అన్నవరపు నాగేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## శిరీష కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచింది.

**ములకలపల్లి సెప్టెంబర్ 4 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:** రూ 5 లక్షల ఆర్థిక సహాయం ఇంటిస్థలం ఇందిరమ్మ ఇల్లు మంజూరు ఆసుపత్రి నిర్లక్ష్యంపై చర్యలు నిందితులకు కఠిన శిక్ష అశ్వారావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం చౌటిగూడెం గ్రామానికి చెందిన గిరిజన యువతి ఊకె శిరీష కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భరోసా ఇచ్చారు. ఇటీవల హైదరాబాద్ లోని ప్రైమ్ కేర్ ప్రైవేట్ ఆసుపత్రిలో నర్సుగా విధులు నిర్వహిస్తున్న శిరీష హత్యకు గురై మృతి చెందిన తరుణంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ జిల్లా కలెక్టర్ అంకిత్ తో కలిసి చౌటిగూడెం గ్రామానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకొని వారికి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం ప్రకటించిన రూ 5 లక్షల ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. అదేవిధంగా ఆ కుటుంబానికి ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం స్థలంతో పాటు ఇంటిని మంజూరు చేసి పట్టాను అందించారు. శిరీష మృతి ఘటనలో ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యం నిర్లక్ష్యంపై విచారణ జరిపిస్తామని పేర్కొన్నారు. విచారణలో ఆసుపత్రి నిర్లక్ష్యం నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. శిరీషను హత్య చేసిన నిందితులకు చట్టప్రకారం కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. కుటుంబంలో ఒకరికి ఔట్ సోర్సింగ్ ఉద్యోగం ఇస్తామన్నారు ధైర్యం గా ఉండాలని ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.



## శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా శ్రావణ మహాలక్ష్మి అలంకరణలో గాయత్రీ అమ్మవారు.

**దమ్మపేట సెప్టెంబర్ 04 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:** దమ్మపేట మండల కేంద్రంలో గల శ్రీ గాయత్రీ ఆశ్రమం నందు గాయత్రీ అమ్మవారిని దర్శించుకోవడం ద్వారా భక్తులకు మనశ్శాంతి, జ్ఞానం, విద్య లభిస్తాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం ఉంది. శుక్రవారం శ్రీ కృష్ణాష్టమి పండుగ సందర్భంగా శ్రావణ 4 వ శుక్రవారము కావున గాయత్రీ అమ్మవారిని మట్టి గాజులతో శ్రావణ మహాలక్ష్మిగా అలంకరణ చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దమ్మపేట పరిసర గ్రామాల నుండి వచ్చిన భక్తులతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. గాయత్రీ ఆశ్రమ నిర్వాహకులు, ఆశ్రమ వ్యవస్థాపకులు ప్రేమ్ సుస్థిర గురూజీ, రమణి దంపతులు గాయత్రీ దేవి అమ్మవారి వాయనము చీర, తాంబులము, గాజులు గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న మహిళా సిబ్బందికి ఇచ్చి మీరు, మీ కుటుంబ సభ్యులు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉండాలని, ఆ జ్ఞానస్వరూపిణి మీ అందరికీ ఆయురారోగ్యాలను, సద్బుద్ధిని, ప్రశాంతతను ప్రసాదించాలని దీవించారు. ఈ సందర్భంగా ప్రేమ్ సుస్థిర గురూజీ మాట్లాడుతూ జ్ఞానానికి ప్రతీక అయిన గాయత్రీ దేవిని ఐశ్వర్య ప్రదాత అయిన మహాలక్ష్మి రూపంలో పూజించడం వల్ల సకల శుభాలు కలుగుతాయి అన్నారు. ప్రతీ పండుగకు ఆశ్రమము నందు సామాజిక సేవా కార్యక్రమం నిర్వహిస్తూ సమాజ శ్రేయస్సుకు, పేదరిక నిర్మూలనకు మరియు మానవతా విలువలను పెంపొందించలని ఉద్దేశ్యంతో నేడు పంచాయతీ సిబ్బందిని ఆశ్రమంకు ప్రత్యేకంగా ఆహ్వానించడం జరిగింది అని, వారు నిరంతరం గ్రామ స్వచ్ఛతను పరిరక్షిస్తూ, పారిశుధ్య పనులను నిర్వహిస్తూ, మొక్కలను పెంచుతూ, ప్రజల వద్ద నుండి చెత్త సేకరిస్తూ గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న సిబ్బంది మెచ్చుకున్నారు.. ఈ సందర్భంగా ఆశ్రమంకు సహాయ సహకారాలు అందిస్తున్న సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, కార్యదర్శి, పాలకవర్గ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ సేవకులు, గాయత్రి పుత్రికలు పాల్గొన్నారు.



## ప్రతి ఇంటికి గానుగు మొక్కల పంపిణీ

- హరితహారం లో ప్రజలు భాగస్వాములు కావాలి
- గాదె పాడు గ్రామ సర్పంచ్.



**కారేపల్లి సెప్టెంబర్ 04 మీ వార్త ప్రతినిధి:** గ్రామపంచాయతీలో ప్రతి ఒక్కరూ హరితహారం కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పర్యావరణ పరిరక్షణకు సహకరించాల్సిందిగా గాదెపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్ అన్నారు. సింగరేణి మండలం గాదెపాడుగాదేపాడు గ్రామపంచాయతీ పరిధిలో ప్రతి ఇంటికి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఒక పూల మొక్క ఒక గానుగ మొక్కను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలు ప్రతి ఇంటికొక రెండు మొక్కల్ని నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యతను వారే చేపట్టాలన్నారు. గ్రామం పచ్చదనం ఉండే విధంగా మన గ్రామపంచాయతీ ని అభివృద్ధి పదంలో ముందు ఉంచవలసిందిగా ప్రజలను కోరారు .ఈ.కార్యక్రమంలో గాదెపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్ ఫీల్డ్ అసిస్టెంట్ కె కెవ్వులియా గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యంగానే ఉన్నాం మరింత సంక్షేమం దిశగా పాలన.

- సురేఖ తొలగింపు బాధే కానీ తప్పదు.
- కార్పోరేషన్లో జూబ్లీహిల్స్ తరహా వ్యూహం జర్నలిస్టుల సంక్షేమానికి కృషి.
- ఐజెయు మీట్ ద ప్రెస్ లో కాంగ్రెస్ అధ్యక్షులు సత్యనారాయణ.




**ఖమ్మం సెప్టెంబర్ 04 మీ వార్త ప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీలో వర్గాలు లేవని భిన్నాభిప్రాయాలు ఉన్నా ఐక్యంగా పనిచేస్తున్నామని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ తెలిపారు. పాత, కొత్త అనే బేధం లేకుండా అందరిని కలుపుకుపోతూ సమర్థులైన వారికి అవకాశాలు కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. సిటీ కాంగ్రెస్, జిల్లా కాంగ్రెస్ సమన్వయంతో పనిచేస్తున్నాయని ఆయన తెలిపారు. శుక్రవారం టియుడబ్ల్యూజె ఐజెయు ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్ క్లబ్లో మీట్ ద ప్రెస్ నిర్వహించారు. టియుడబ్ల్యూజె జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు సమన్వయకర్తగా వ్యవహరించగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నామా పురుషోత్తం కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పలువురు విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ జిల్లాలో ముగ్గురు మంత్రుల మధ్య ఐక్యత లేదని లక్షణరేఖలు గీసుకుని పనిచేస్తున్నారన్న ప్రశ్నకు సత్యనారాయణ స్పందిస్తూ అది ప్రచారం మాత్రమేనని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మంత్రులు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని కాంగ్రెస్ కార్యాలయానికి సైతం ముగ్గురు మంత్రులు వస్తున్నారని కార్యక్రమాలను సమన్వయం చేస్తున్నారని ఆయన తెలిపారు. కొండా సురేఖ తొలగింపు బాధకరమేనని ఓబిసి బిడ్డగా ఆమె తొలగింపు పట్ల ఆవేదన ఉన్నా ప్రస్తుత పరిస్థితులు తొలగింపుకు కారణమైన అంశాల పట్ల కాంగ్రెస్ అధి నాయకత్వంతో ఏకీభవిస్తున్నానని సత్యనారాయణ తెలిపారు. సీతారామ ప్రాజెక్టుకు సంబంధించి మీడియా అడిగిన ప్రశ్నలకు ఆయన స్పందిస్తూ ప్రభుత్వాలు మారినా పాలనకు సంబంధించిన అంశాలు కొనసాగుతాయని రాజీవ్ సాగర్ పేరుతో కాంగ్రెస్ పార్టీ గోదావరిపై ఎత్తిపోతలు ప్రారంభించిందని దాని పేరు మార్చి సీతారామ పేరుతో బిఆర్ఎస్ కొనసాగించిందని దానిని కాంగ్రెస్ పార్టీ పూర్తి చేస్తుందన్నారు. సీతారామ పట్ల నిర్లక్ష్యం లేదని గోదావరి జలాలను ఉమ్మడి ఖమ్మంజిల్లాకు అందించడమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందన్నారు. సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి మీడియా అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ లోటు బడ్జెట్తో రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ప్రారంభమైందని బిఆర్ఎస్ ఉద్యోగుల వేతనాలు ఇవ్వలేక పదవీ విరమణ గడువును పొడిగించిందని, రీయంబర్స్మెంట్ పెండింగ్లో ఉంచిందని బిఆర్ఎస్ తప్పులను కాంగ్రెస్ పార్టీ సరిచేస్తూ పాలనను గాడిలో పెడుతుందన్నారు. 22ఏ పై అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ అధికారుల తప్పిదాల కారణంగా సమస్య తలెత్తిందని దానిని వీలైనంత మేర రైతాంగానికి నష్టం జరగని రీతిలో పరిష్కారం ఉంటుందని కేటిఆర్, హరీష్ రావులు బిఆర్ఎస్ పార్టీ దానిని రాద్ధాంతం చేస్తున్నాయన్నారు. సంక్షేమ పథకాల అమలులో విఫలమైందన్న మీడియా ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని సత్యనారాయణ తెలిపారు. మరో రెండేళ్లు సమయం ఉందని ఈ రెండేళ్ల కాలంలో సంక్షేమ పథకాల అమలుతో పాటు వ్యవసాయం, విద్య, వైద్య రంగాలను మరింత బలోపేతం చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తుది బిల్లులకు సంబంధించి సత్వర చెల్లింపులు జరిగేవిధంగా గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. ముగ్గురు మంత్రులతో తనకు సఖ్యత ఉందని డిసిసి నిర్వహిస్తున్న ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు వివిధ శాఖల ద్వారా సమన్వయం చేస్తున్నామన్నారు. కార్పోరేషన్ ఎన్నికలపై కదిలిక లేదన్న మీడియా ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక తరహా వ్యూహాన్ని ఖమ్మంలో అమలు చేస్తామని బిఆర్ఎస్ తమకు సరైన పోటీ కాదన్నారు. మాకు ప్రచారానికి పది రోజులు చాలునని ఆయన సమాధానం ఇచ్చారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యపై మీడియా అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇస్తూ ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చిన మాట వాస్తవమేనని ఖమ్మం సొసైటీ స్థలాల పంపిణీకి సంబంధించి త్వరలో మంత్రుల దృష్టికి, పిసిసి అధ్యక్షుని దృష్టికి తీసుకుపోతా మన్నారు. జర్నలిస్టుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి డిసిసి అధ్యక్షునిగా కృషి చేయడంతో పాటు ఇండ్ల స్థలాల సాధనకు జర్నలిస్టులతో కలిసి పనిచేస్తానన్నారు. మీట్ ద ప్రెస్కు ముందు నూతి సత్యనారాయణ గౌడ్ను టియుడబ్ల్యూజె ఐజెయు ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్, రాష్ట్ర నాయకులు నర్వనేని వెంక అధ్యక్షులు కనకం సైదులు, ఐజెయు నాయకులు వనం వెంకటేశ్వర్లు, చెరుకుపల్లి శ్రీనివాస్, మోహినుద్దీన్, సీ పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో జాడ లేని హామీలు
# మోసపూరిత వాగ్దానాలు నెరవేరేది ఎన్నడు?




- కెసిఆర్ రాక కోసం ప్రజలు నిరీక్షణ రాబోయేది బి ఆర్ఎస్ ప్రభుత్వమే.
- బి ఆర్ఎస్ నేత ఎమ్మెల్సీ తాత మధు టిఆర్ఎస్ నేతల బైకు ర్యాలీ- వంటావార్పు.

**కారేపల్లి సెప్టెంబర్ 4 మీ వార్త ప్రతినిధి:** ఎన్నికల సమయంలో మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి తమ స్వార్థాల కోసం నేతలు పాటుపడుతున్నా ప్రజా పాలన ప్రభుత్వానికి గుడ్ బై చెప్పే రోజులు దగ్గరికి వచ్చాయని రాబోయే బి ఆర్ఎస్ ప్రభుత్వమేనని జిల్లా బీఆర్ఎస్ నేత శాసనమండలి సభ్యులు తాత మధు మాజీ ఎమ్మెల్యే బానోతు చంద్రావతి నేతలు అన్నారు. సింగరేణి మండలం కారేపల్లి క్రాస్ రోడ్ నందు కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు చేసిన మోసానికి నిరసనగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ఆదేశాలతో శుక్రవారం వంటావార్పు కార్యక్రమాన్ని మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమరభేరి సమావేశంలో ఎమ్మెల్సీ తాత మధు నాయకులు మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో తెలంగాణ అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేశారని, అడగకుండానే ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించిన ఘనత కేసీఆర్కే దక్కుతుందని పేర్కొన్నారు. తెలంగాణ అనేది మేధావుల ఆలోచనతో ఏర్పడిన రాష్ట్రం కాగా, తెలంగాణ అస్తిత్వం కోసం ఉద్యమించి, రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. రైతు బిడ్డగా రైతుల కష్టాలు,సమస్యలు కేసీఆర్కు తెలుసని, అందుకే ఆయన పాలనలో రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు. అధికారం కోసమే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలకు ఇచ్చిన హామీలు నేడు తెలంగాణ ప్రజలకు శాపంగా మారాయని విమర్శించారు. మోసపూరిత హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధి కంటే భూములు అమ్ముకోవడంపైనే కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిందని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన వంట వార్పు కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ విధానాలపై నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజల హక్కులు, సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని నాయకులు తెలిపారు ఈ. కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు బానోత్ మనీషా లక్ష్మీ మదన్ లాల్, లాకవత్ గిరిబాబు, ,పొట్ల శ్రీనివాస్ రావు,కట్ట కృష్ణ, బాణాల శ్రీనివాసులు, మాజీ జడ్పీటీసీ లు ముత్యాల సత్యనారాయణ, ఉనేం వీరేందర్, వాంకుడోత్ జగన్, మైనారిటీ నాయకులు ఎస్కే గౌస్ ఉద్దీన్ అప్పారావు, డొంకెన రవీందర్, మాజీ సర్పంచ్ కుమార్,మాజీ ఎంపీటీసీలు శంకర్ అజ్మీర రవి, అచ్చయ ,మండల ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బస్సిలాల్, తాత వెంకన్న, నాగరాజు, ,వికాస్, రాజేష్,మాజీ సర్పంచులు జర్పుల హచ్చు, సక్రూ, మోహన్, జాల సాంబ సింగరేణి మండల బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వశాంతికి బెస్ట్ టీచర్ అవార్డు. 35 ఏళ్లుగా విద్యాభివృద్ధికి సేవలు.

- పసుపులేటి సేవలకు గుర్తింపు.
- నేడు అవార్డు అందజేత.

**సత్తుపల్లి సెప్టెంబర్ 04 మీ వార్త టౌన్ రిపోర్టర్:** సత్తుపల్లి ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం అందజేసే జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపాల్ పసుపులేటి నాగేశ్వరరావు (ఎంఏ బిఈడి) ఎంపికయ్యారు. గత 35 సంవత్సరాలుగా విద్యాభివృద్ధికి ఆయన అందిస్తున్న సేవలను గుర్తించిన ప్రభుత్వం ఈ అవార్డుకు ఎంపిక చేసింది. విద్యార్థుల భవిష్యత్తే ధ్యేయంగా విద్యారంగంలో కొనసాగుతున్న నాగేశ్వరరావు 2007 లో మీ లక్ష్యం మీ చేతుల్లో పుస్తకం రచించారు. విద్యార్థుల్లో నైతిక, మానవీయ విలువలను పెంపొందించేందుకు వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహిస్తూ ప్రముఖుల ప్రశంసలు పొందారు. పాఠశాల నిర్వహణ తో పాటు సుమారు 20 సంవత్సరాల పాటు ప్రముఖ దినపత్రికలో జర్నలిస్టుగా అనేక సామాజిక సేవ చేశారు.

**విశ్వశాంతి విద్యార్థుల విజయాలు.**

విద్యార్థుల ప్రతిభను వెలికితీయడంలో విశ్వశాంతి విద్యాలయం అనేక విజయాలు సాధిస్తోంది. ఇటీవల ప్రకటించిన తెలంగాణ పాలిసెట్ ఫలితాల్లో విశ్వశాంతి విద్యార్థి ఆర్భాజ్ అలీ 120/120 మార్కులతో రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించి సత్తుపల్లి ఖ్యాతిని రాష్ట్రస్థాయికి చాటారు.గత ఐదు సంవత్సరాలుగా పదో తరగతిలో 100 శాతం ఫలితాలు సాధిస్తున్న విశ్వశాంతి విద్యార్థులు ప్రతి సంవత్సరం బాసర ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధిస్తున్నారు. వివిధ ప్రతిభా పరీక్షలు, పోటీ పరీక్షల్లోనూ విద్యార్థులు ప్రతిభ కనబరిచి బహుమతులు సాధిస్తున్నారు.

**వ్యక్తిత్వ వికాస తరగతులు.**

విద్యాభివృద్ధిలో భాగంగా పసుపులేటి నాగేశ్వరరావు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, వసతిగృహ విద్యార్థులకు పరీక్షల సన్నద్ధత, ప్రజెంటేషన్, నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసం తదితర అంశాలపై ఉచితంగా తరగతులు నిర్వహిస్తున్నారు. వ్యక్తిత్వ వికాస బోధకుడిగా విద్యార్థులు, ఉపాధ్యాయులతో పాటు పోలీస్ శాఖ తదితర విభాగాల్లోనూ శిక్షణా





కార్యక్రమాలు నిర్వహించారు.

**సామాజిక సేవలో.**

విద్యారంగంతో పాటు సామాజిక, సాంస్కృతిక సేవల్లోనూ నాగేశ్వరరావు చురుకైన పాత్ర పోషిస్తున్నారు. ప్రస్తుతం సృజన సాహితీ సంస్థ, లయన్స్ క్లబ్, లైవ్ స్వచ్ఛంద సేవా సంస్థ, నవరస కళా పరిషత్, శ్రీ రామకృష్ణ సేవా సమితి వంటి సంస్థల్లో వివిధ బాధ్యతల్లో కొనసాగుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. అలాగే సత్తుపల్లి డివిజన్ ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ (తెరాస్మా ) అధ్యక్షుడిగా కొనసాగుతూ విద్యారంగ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు.

**పలువురి అభినందనలు.**

సుపులేటి నాగేశ్వరరావు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక కావడం పట్ల విశ్వశాంతి విద్యాలయం ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యాభిమానులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు. విద్యారంగంలో ఆయన చేస్తున్న సేవలకు ఈ అవార్డు తగిన గుర్తింపుగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు.

# ఇచ్చిన హామీలను అమలు చేయడం లో కాంగ్రెస్ సర్కార్ విఫలం.

- ప్రతి హామీ అమలు చేసి చిత్తశుద్ధిని చాటుకోవాలి.
- వెయ్యి రోజుల పాలన తుస్సే.
- ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి.
- ఎమ్మెల్సీ తాతా మధు పిలుపు.
- కొత్త లింగాలలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ నిరసన ప్రదర్శన, 'వంటా-వార్పు'



**కామేపల్లి సెప్టెంబర్ 04 మీ వార్త ప్రతినిధి:** ప్రజా సమస్యలను గాలికి వదిలి ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఎమ్మెల్సీ తాత మధు సూదన్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనా వైఫల్యాలను నిరసిస్తూ శుక్రవారం ఇల్లందు-ఖమ్మం ప్రధాన రహదారిలో కామేపల్లి మండలం కొత్త లింగాల క్రాస్ రోడ్ లో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం పెద్ద ఎత్తున 'వంటావార్పు' కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మధుసూదన్ మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధి సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గాలికి వదిలేసిందని ఆరోపించారు. ఇచ్చిన హామీలు 420 గా మిగిలిపోయాయని కాంగ్రెస్ పాలకులు అలవి కానీ హామీలు ఇచ్చి ప్రజల నుండీ తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొంటుందని ప్రభుత్వ విధానాల పట్ల ప్రజలు విసుగు పోయి ఉన్నారని అన్నారు.కాంగ్రెస్ పాలకు లను అడుగడుగునా నిలదీయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన తుస్సే అన్నారు. ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి చిత్తశుద్ధిని చాటుకోవాలని డిమాండ్ చేశారు. మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షుడు అంతోటి అచ్చయ్య, మండల నాయకులు మల్లెంపాటి శ్రీనివాసరావు, సామా మోహన్ రెడ్డి, కాట్రాల రాంబాబు, వడియాల కృష్ణారెడ్డి, తీర్థాల



చిదంబర రావు, మండల మహిళా నాయకురాలు మల్లెంపాటి కవిత,సర్పంచ్ లు జాటోత్ లూసి, ధరావత్ నాగమణి, పడిగ నాగమణి, మాలోత్ కిషన్ నాయక్, సతాకోటి హనుమంతరావు, చిప్పలపల్లి శ్రీనివాసరావు, ఆదూరి ప్రసాద్, రాయల చిన్న వెంకటేశ్వర్లు,పాలెం మధు,ఎన్.చందర్ రావు, కన్నమాల రాంబాబు, జల్లి రాములు, గండమాల చందర్ రావు, అజ్మీర కుమార్, కొనకంచి శంకర్ రావు, చిప్పలపల్లి పుల్లయ్య,ధరావత్ రాందాస్ నాయక్, నాగరాజు, బత్తుల పుల్లయ్య, గడ్డం వెంకటేశ్వర్లు,కామేపల్లి సెల్ పాయింట్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ 'డ్రాగన్'లో షాహిద్ కపూర్, ఆలియా భట్?

ఎన్టీఆర్ – ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న హై–వోల్టేజ్ యాక్షన్ ప్రాజెక్ట్ 'డ్రాగన్' నుంచి ఒక క్రేజీ అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ హీరో షాహిద్ కపూర్, ప్రముఖ నటి ఆలియా భట్ ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు తెలుస్తుంది. దీనికి సంబంధించిన వార్తలు అటు బీ టౌన్‌తో పాటు ఇటు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. ఇందులో షాహిద్ కపూర్ పవర్‌ఫుల్ విలన్ పాత్రలో కనిపించనుండగా, ఆలియా భట్ కీలకమైన పాత్రలో ఎన్టీఆర్ సరసన నటించనున్నట్లు ఫిల్మ్ నగర్ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులను సృష్టించేందుకు సిద్ధమవుతున్న ఈ భారీ మల్టీస్టారర్ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే ప్రేక్షకుల్లో మరియు టాలీవుడ్ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇక ఈ ప్రాజెక్ట్‌ను ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తుండగా మైత్రీ మూవీ మేకర్స్, యువ సుధా ఆర్ట్స్ కలిసి సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.

## ప్రశాంత్ నీల్ మూవీకి సెన్సార్ కష్టాలు.. రివైజింగ్ కమిటీని ఆశ్రయించిన '418' టీమ్!




అగ్ర దర్శకుడు ప్రశాంత్ నీల్ సమర్పణలో తెరకెక్కిన హారర్ సినిమా '418' సెన్సార్ బోర్డు అడ్డంకులను ఎదుర్కొంటోంది. ఈ సినిమాలో హారర్ సీన్లు ఎక్కువగా ఉన్నాయంటూ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ అభ్యంతరం తెలపడంతో, మేకర్స్ రివైజింగ్ కమిటీని ఆశ్రయించారు. కిర్తన్ నాడగౌడ దర్శకత్వం వహించిన ఈ చిత్రం జూలై 31నే విడుదల కావాల్సి ఉండగా, సెన్సార్ సమస్యల కారణంగా వాయిదా పడింది. అయితే సర్టిఫికేషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాత కొత్త విడుదల తేదీని ప్రకటించనున్నారు.వీశీజఅవం ఈ చిత్రంలో సూర్య రాజ్, చరణ్ లక్కరాజు, ప్రీతి పగడాల ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ప్రశాంత్ నీల్ వద్ద అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేసిన కిర్తన్ నాడగౌడ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. మైత్రి మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, ప్రశాంత్ నీల్ సమర్పిస్తున్నాడు. అయితే ఒక హారర్ చిత్రంలో హారర్ ఎలిమెంట్స్ ఎక్కువగా ఉన్నాయని సెన్సార్ బోర్డు అభ్యంతరం తెలపడం పట్ల నెటిజన్లు సోషల్ మీడియాలో సంధిస్తున్నారు. 'హారర్ సినిమాలో హారర్ సీన్లు కాక ఇంకేముంటాయి?' అంటూ సోషల్ మీడియాలో ట్రోల్స్ చేస్తున్నారు.

## టాలీవుడ్‌లో 'లాలో' రీమేక్.. శ్రీకృష్ణుడిగా విజయ్ దేవరకొండ?



గుజరాతీలో సంచలన విజయం సాధించి బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించిన 'లాలో -- కృష్ణ సదా సహాయతే' సినిమా తెలుగు రీమేక్‌కు సంబంధించిన వార్తలు టాలీవుడ్‌లో ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారాయి. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి రోజుకో కొత్త పేరు తెరపైకి వస్తుండటంతో సినిమాపై అంచనాలు తారాస్థాయికి చేరుకుంటున్నాయి. అంకిత్ సకియా దర్శకత్వంలో రూపొందిన ఈ డివోషనల్–డ్రామా చిత్రం గుజరాతీలో రూ. 100 కోట్లకు పైగా వసూలు చేయగా, ఈ సినిమా తెలుగు రీమేక్ హక్కులను ప్రముఖ నిర్మాత దిల్ రాజు దక్కించుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. మొదట ఈ చిత్రంలో కీలకమైన శ్రీకృష్ణుడి పాత్రలో మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తారంటూ జోరుగా ప్రచారం జరగగా, తాజా సినీ వర్గాల సమాచారం ప్రకారం ఆ స్థానంలో రౌడీ హీరో విజయ్ దేవరకొండ కనిపించనున్నాడని ప్రచారం ఊపందుకుంది. 'కల్కి 2898 ఏడీ' చిత్రంలో ఇప్పటికే అలరించిన విజయ్ దేవరకొండ, ఇప్పుడు శ్రీకృష్ణుడి పాత్రలో నటించనున్నాడనే వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతుండటంతో అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. సాధారణ ఆటో డ్రైవర్ జీవితంలో జరిగే ఊహించని పరిణామాలు, ఆధ్యాత్మిక అనుభవాలు, శ్రీకృష్ణుడి నేతృత్వంలో సాగే ఆత్మశోధన ఈ చిత్ర ప్రధానాంశం కావడంతో తెలుగు ప్రేక్షకుల భావోద్వేగాలను హత్తుకోవడం ఖాయమని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. దిల్ రాజు నిర్మాణంలో, విజయ్ దేవరకొండ లాంటి యూత్ ఫాలోయింగ్ ఉన్న హీరో ఈ శక్తివంతమైన పాత్రలో కనిపించబోతున్నారనే ప్రచారంపై మేకర్స్ నుండి ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడనప్పటికీ, త్వరలోనే పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది.

## చదువు మధ్యలో ఆపినందుకు ఇప్పటికీ బాధగా ఉంది - కరీనా కపూర్

బాలీవుడ్ ప్రముఖ నటి కరీనా కపూర్ తన విద్యాభ్యాసాన్ని పూర్తి చేయలేకపోయాననే లోటు తనలో ఇప్పటికీ ఉండిపోయిందని అన్నారు. సినిమాలపై ఉన్న మక్కువతో చదువును మధ్యలోనే ఆపేయడం పట్ల ఆమె తాజాగా విచారం వ్యక్తం చేశారు. కేవలం 19 ఏళ్ల వయసులో, 2000 సంవత్సరంలో అభిషేక్ బచ్చన్ సరసన 'రెఫ్యూజీ' సినిమాతో నటిగా తెరంగేట్రం చేసిన ఆమె.. ఆ తర్వాత పూర్తిగా సినిమాలపైనే దృష్టి పెట్టడంతో పదకొండవ తరగతితోనే చదువుకు స్వస్తి చెప్పాల్సి వచ్చిందని ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. తన వ్యక్తిగత అనుభవం దృష్ట్యా, తన కుమారులు ముందుగా చదువును పూర్తిగా ముగించుకున్న తర్వాతే తమకు ఇష్టమైన రంగాల వైపు అడుగులు వేయాలని కోరుకుంటున్నట్లు ఆమె స్పష్టం చేశారు. ఇక భారతదేశంలో బాలికల విద్యను ప్రోత్సహించేందుకు యూనిసెఫ్ తనను సంప్రదించినప్పుడు, తన విద్యాభ్యాసం అసంపూర్తిగా మిగిలిపోయిందనే వెలితి కారణంగానే తాను ఆ ఉద్యమంతో మానసికంగా మరింతగా కనెక్ట్ అయ్యానని తెలిపారు. హిందీ చిత్ర పరిశ్రమలో అగ్రనటిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కరీనా, ప్రస్తుతం మేఘనా గుల్జార్ దర్శకత్వంలో పృథ్వీరాజ్ సుకుమారన్‌తో కలిసి నటిస్తున్న డైరా (ఙఖుఎతీఖు) చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు.





## 'వీర ధీర సూరన్' దర్శకుడితో కమల్ హాసన్ కొత్త మూవీ!

కోలీవుడ్‌లో ఓ సరికొత్త క్రేజీ కాంబినేషన్ సెట్స్ పైకి రానుంది. 'చిత్తా', 'వీర ధీర సూరన్' వంటి విభిన్న చిత్రాలతో టాలెంటెడ్ దర్శకుడిగా పేరు తెచ్చుకున్న ఎస్.యు. అరుణ్ కుమార్ తాజాగా విశ్వనటుడు ఉలగనాయగన్ కమల్ హాసన్‌తో సినిమా చేయబోతున్నాడు. కమల్ హాసన్ సొంత నిర్మాణ సంస్థ రాజ్‌కమల్ ఫిలింస్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ సినిమా తెరకెక్కుతోంది. సహజమైన భావోద్వేగాలు, సరికొత్త కథాంశాలతో ప్రేక్షకులను మెప్పించడంలో ప్రత్యేక శైలి కలిగిన ఎస్.యు. అరుణ్ కుమార్ దర్శకత్వంలో కమల్ హాసన్ నటిస్తుండటంతో ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల ఈ చిత్రానికి సంబంధించిన టెస్ట్ షూట్ స్టిల్స్ సోషల్ మీడియాలో లీకై నెట్టింట తెగ వైరల్ కాగా, తాజాగా మేకర్స్ ఈ ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటించి అభిమానులకు సర్‌ప్రైజ్ ఇచ్చారు. ఇందులో కమల్ హాసన్ మునుపెన్నడూ చూడని సరికొత్త మాస్ అండ్ ఇంటెన్స్ లుక్‌లో కనిపించబోతున్నట్లు తెలుస్తోంది. సాధారణ రొటీన్ కమర్షియల్ సినిమాలకు భిన్నంగా, బలమైన కంటెంట్ మరియు రియలిస్టిక్ యాక్షన్ ఎలిమెంట్స్‌తో ఈ ప్రాజెక్ట్ ఉండబోతున్నట్లు సమాచారం. చిత్రానికి సంబంధించిన పూర్తి వివరాలు, నటీనటులు అలాగే సాంకేతిక నిపుణుల జాబితాను త్వరలోనే అధికారికంగా వెల్లడించనున్నట్లు నిర్మాణ సంస్థ తెలిపింది.